క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



గీసుకొండ : మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దౌడు బాబు గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్, వార్డు, కోఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం..

గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ గరీబ్‌నగర్‌లో నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్ గురువారం ప్రారంభించారు. కార్పొరేటర్ ఆకులపెల్లి మనోహర్, సూపర్‌వైజర్ మాధవి, అంగన్‌వాడీ టీచర్ బెజ్జంకి ప్రియాంక, అంగన్‌వాడీ టీచర్, ఆయాల సంఘం జిల్లా అధ్యక్షురాలు అనితాకుమారి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పోగుల సంజీవ, మార్త రాజేశ్ ,నర్సింహ, చక్క రమేశ్, మోహన్ రెడ్డి, బొజ్జం తిరుపతి, అష్మద్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం



ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే పెద్ది ప్రత్యేక కృషి చేస్తున్నారని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్‌లో ఎన్‌హెచ్‌ఎం కింద మంజూరైన రూ.20 లక్షలతో హెల్త్‌సబ్ సెంటర్ నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అందుబాటులోకి వైద్యాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో హెల్త్ సబ్‌సెంటర్‌ల నిర్మాణాలు చేయించడం జరుగుతుందన్నారు. సర్పంచ్ కవితారవి, ఉపసర్పంచ్ రాములు, ఏఈ రత్నాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దోపిడీని అరికట్టాలి



గీసుకొండ : కొమ్మాల అంగడిలో పశువుల అమ్మకం, కొనుగోలుకు సంబంధించి కాంట్రాక్టర్లు నిర్ణయించిన దానికి మించి రహదారి ఫీజును ఎక్కువగా వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని విశ్వనాథపురం గ్రామస్తులు గురువారం ఎంపీఓ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. పశువుకు రూ.200, గొర్రె లేదా మేకకు రూ. 100వసూలు చేయాల్సి ఉండగా అధికంగా వసూలు చేస్తున్నారని, కాంట్రాక్టర్ల అక్రమాలను అరికట్టి, అంగడి సజావుగా సాగేలా చూడాలని గుగులోత్ రాజు, వాంకుడోత్ తిరుపతి, మహేందర్, భద్రి, కె.వెంకన్న, వి.సురేందర్ కోరారు.

బీరు సీసాలో బల్లి అవశేషాలు



ఖానాపురం : బీరు సీసాలో బల్లి అవశేషాలు కనిపించిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన శ్రీమన్నారాయణ తన స్నేహితుడితో కలిసి మండల కేంద్రంలోని వైన్‌ షాపులో రెండు కింగ్‌ఫిషర్ బీర్లను కొనుగోలు చేశారు. బీరును తాగుతుండగా ఒక బాటిల్‌లో బల్లి అవశేషాలు కనిపించడంతో మద్యం షాపునకు వెళ్లి ప్రశ్నించగా తమకేం తెలియదని సమాధానమిచ్చారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి



ఆదిరెడ్డి మృతదేహం

సంగెం : అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్యాయనికి యత్నించిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన కొట్టం ఆదిరెడ్డి(83) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాగా, బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో నొప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తిచెంది ఆదిరెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఎంజీఎంకు తరలించి చికిత్స చేయిస్తుండగా బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు.

సంక్షేమ పథకాలను వివరించాలి

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- రైతులకు పరిహారం అందజేత



దుగ్గొండి: రైతులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు

నర్సంపేట రూరల్ : తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేటలో వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటల రైతులకు నష్టపరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి గురువారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్లు, పార్టీ మండల అధ్యక్షుడు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ బీఆర్‌ఎస్ కార్యకర్తకు బీమా

నర్సంపేట : బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన ప్రతీ కార్యకర్తకు రూ.2లక్షల బీమా వర్తిస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నర్సంపేట మండలం ముత్తోజిపేట గ్రామానికి చెందిన రాయిశెట్టి మల్లయ్య బీఆర్‌ఎస్ సభ్యత్వం పొంది ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీ, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

హరీష్‌రావుపై వ్యాఖ్యలు సరికాదు

తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీష్‌రావుపై ఆంధ్రప్రదేశ్ మంత్రులు అర్థంలేని వ్యాఖ్యలు చేయడం సరికాదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను చూసి ఆంధ్రా ప్రజలు సుమారు 50లక్షల మంది హైదరాబాద్‌కు వలసవచ్చారన్నారు.

అంబేడ్కర్ రాజ్యాంగ ఫలమే తెలంగాణ

దుగ్గొండి : భారత రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాల ఆవశ్యకతపై అంబేడ్కర్ పొందుపరిచిన ఆర్టికల్ ఫలంగానే నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, గొప్ప సామాజిక వేత్తగా అంబేడ్కర్ పేరు గడించారన్నారు. త్వరలో నర్సంపేటలో రూ.10లక్షలతో అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

రైతులకు చెక్కుల పంపిణీ

మండలంలోని పలు గ్రామాలలో 2022జనవరిలో కురిసిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లక్ష్మీపురం రైతు వేదికలో అందజేశారు.

మనస్సు చలించింది.. పరిహారం అందిస్తున్నాం

నల్లబెల్లి : గతేడాది వర్షాలతో నష్టపోయిన రైతుల పంటలు పరిశీలించా.. మనస్సు చలించింది. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ రైతులకు పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) అందిస్తున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లబెల్లి, కొండాయిల్‌పల్లి, లెంకాలపల్లి, నందిగామ, రేలకుంట గ్రామాల రైతులకు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి ఇన్‌పుట్ సబ్సిడీ చెక్కులను గురువారం పంపిణీ చేశారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



జోడోయాత్రలో పాల్గొన్న దొంతి మాధవరెడ్డి

నెక్కొండ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందాయని ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని రెడ్లవాడ, మహబూబ్‌నాయక్ తండా జీపీలలో బుధవారం రాత్రి ఆయన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనగా.. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. రాజీవ్‌గాంధీ సందేశాన్ని తెలియజేశారు. తండాలో గిరిజనుల సమస్యలను తెలుసుకొని వారితో మాట్లాడారు. ఎన్నికలప్పుడు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ఓట్లు వేయించుకున్న నాయకులు తమకు ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని దొంతి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇస్తామని గిరిజనులకు ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం జరిగిందని ఆయన ఆరోపించారు. దీంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని, ఇంత జరుగుతున్న ప్రతిపక్షాలు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్న డిమాండ్‌కు ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ అవినీతి అక్రమాలపై నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగానే రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసిందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కి అశోక్, దూదిమెట్ల మల్లిక్‌యాదవ్, ఎంపీటీసీ బాదావత్ రవి, పాలాయి శ్రీనివాస్, నాయకులు లావుడ్యా తిరుమల్, రాచకొండ రఘు, గై లక్ష్మణ్, బండి శివకుమార్, జాటోత్ భిక్షపతి, బానోత్ శంకర్, కొమురయ్య, వెంకట్రాం, యాదగిరి, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

'నిరుద్యోగ మార్చ్' కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు




భిక్షాటన చేస్తున్న యువమోర్చా నాయకులు

నర్సంపేట : ఈనెల 15న వరంగల్‌లో నిర్వహించే నిరుద్యోగ మార్చ్ కరపత్రాలను నర్సంపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం బీజేపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి నష్టపోయిన అభ్యర్థులకు రూ.లక్ష పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

యువమోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగ భిక్షాటన

నర్సంపేటలో భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో గురువారం నిరుద్యోగ భిక్షాటన చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యం వల్ల పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు చేయాల్సిన నిరుద్యోగ యువకులు భిక్షాటన చేయాల్సి పరిస్థితి నెలకొందని పట్టణ యువ మోర్చా అధ్యక్షుడు గూడూరు సందీప్ అన్నారు. ఈనెల 15న జరిగే నిరుద్యోగ మార్చ్‌కు నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాశ్, దుగ్యాల సమ్మయ్య, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, కలచర్ల రామాంజనేయ, జిల్లా యువ మోర్చా కార్యదర్శి రమేష్ పాండే, పట్టణ యువ మోర్చా అధ్యక్షుడు గూడూరు సందీప్, జనరల్ సెక్రటరీ సామల ప్రవీణ్‌కుమార్, ఠాకూర్ విజయ్‌సింగ్, కోమండ్ల సప్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు

నర్సంపేట: హనుమకొండలో ఈనెల 16న సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ.. టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో చేపట్టే పెన్షన్ కాన్‌స్టిట్యూషనల్ రైట్ ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్‌ఈయూ) నర్సంపేట బాధ్యుడు పాత శ్యాంప్రసాద్ కోరారు. ఈమేరకు పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ మోడల్ స్కూల్‌లో గురువారం ర్యాలీ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.. సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులంతా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సొనబోయిన రవిచంద్ర, మహబూబాబాద్ జిల్లా బాధ్యులు నీలం రమేశ్, మనుగొండ రమేశ్, శీలం మల్లయ్య, బానోతు స్వామి, పూణెం సురేందర్, నాంపల్లి రాజశేఖర్, బానోతు రాజు, మధుసూదన్, గుగులోతు సుధాకర్, నర్సింహ, వంగ సంతోశ్, పి.చంద్రమౌళి, స్వామినాథన్, మర్రి రాజు, గోపాల్‌రావు, సురేశ్, నామాల మోహన్, యాకయ్య, రాజేందర్, బోడ రమేశ్, జ్యోతి, అనిత, రామేశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీకి మద్దతివ్వాలి..

చెన్నారావుపేట: టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ర్యాలీకి మద్దతు ఇవ్వాలని మండల కేంద్రంలో గురువారం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డిని సీపీఎస్ ఉద్యోగులు కలిసి కోరారు. పీఆర్టీయూ టీఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు నీలం రమేశ్, నర్సంపేట బాధ్యులు పాత శ్యాంప్రసాద్, డివిజన్ బాధ్యులు శీలం మల్లయ్య, చెన్నారావుపేట బాధ్యులు బానోత్ వెంకన్న ఉన్నారు.

16న 'ఆదర్శ' ప్రవేశ పరీక్ష

సంగెం : మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి అర్హత పరీక్షను ఈనెల 16న ఆదివారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ముజుబూర్ రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10గంటల నుంచి 12గంటలు, 7నుంచి 10వ తరగతి ప్రవేశాలకు మధ్యాహ్నం పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.

వీడ్కోలు సమావేశం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారు బాలాజీ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు గురువారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ట్రెజరర్ వనజారెడ్డి, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, భానురేఖ, వి.నారాయణ, సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని 10వ వార్డుకు చెందిన మద్దెల వెంకటేష్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, వెంకటేష్ మృతదేహంపై స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. మామిడాల భిక్షపతి, నాగిశెట్టి ప్రవీణ్, వస్తం ఎల్లస్వామి, వస్తం కృష్ణ, మారపెల్లి అశోక్, ఆడెపు రవీందర్, మహేందర్, ఆనందం, గుగులోత్ గణేష్, మద్దెల చిన్నయ్య, సత్యం, రాజు, శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కాజీపేట రూరల్: రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు కాల్వ శ్రీనివాస్, సీహెచ్.శంకర్‌రావు అన్నారు. భారతీయ ఢిల్లీ రైల్వే బోర్డు పీఎన్‌ఎం సమావేశంలో రైల్వే ఇంజనీరింగ్ విభాగానికి చెందిన గ్యాంగ్‌మెన్ల సమస్యలను పరిష్కరించాలని ప్రస్తావించినట్లు గురువారం తెలిపారు. రైల్వే కార్మికుల డిమాండ్లు, సమస్యలు పరిష్కరించాలని ప్రస్తావించి తిరుగు ప్రయాణంలో గురువారం హజ్రత్ నిజాముద్దీన్ – బెంగళూర్ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో కాజీపేట జంక్షన్‌కు చేరుకున్నారు.

మాంటిస్సోరిలో అంబేడ్కర్ జయంతి

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మహిళను చేరదీసిన సఖి సిబ్బంది



గీసుకొండ : మండలంలోని దూద్యాతండా దుర్గమ్మ గుడి వద్ద తప్పిపోయి వచ్చిన గుర్తు తెలియని ఓ మహిళను సఖి కేంద్రం నిర్వాహకులు గురువారం రాత్రి చేరదీశారు. రాజన్న అనే వ్యక్తి ఆ మహిళ గురించి మహిళా హెల్ప్ లైన్-181కు ఫోన్ చేయగా సఖి కౌన్సిలర్ నూర్జహాన్, నిర్మలాదేవి వెంటనే స్పందించి ఆమెను చేరదీశారు. తన పేరు బీమండ్ల దేవమ్మ, ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోగులపల్లి గ్రామం అని చెబుతోందని, ఎవరో గుర్తుతెలియని వారు తీసుకుని వచ్చి తనను ఖమ్మంలో వదిలేశారని, అక్కడి నుంచి దూద్యతండాకు తాను ఎలా వచ్చానో తెలియడం లేదని చెబుతోందని సిబ్బంది తెలిపారు. ఆమె బంధువులు వచ్చేవరకు తమ సంరక్షణలో ఉంటుందని వారు పేర్కొన్నారు.

బీసీల సంక్షేమానికి బీజేపీ భరోసా



చెన్నారావుపేట: ప్రచారం చేస్తున్న నాయకులు

రాయపర్తి : మండల కేంద్రంలో పల్లె పల్లెకు ఓబీసీ.. ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, మండల అధ్యక్షుడు పెండ్యాల గణేష్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. బీసీలకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాల ప్రయోజనాలను చేకూర్చిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు.

బీజేపీతోనే బీసీలకు సముచిత న్యాయం

చెన్నారావుపేట : బీజేపీ పాలనతోనే బీసీలకు సముచిత న్యాయం లభిస్తుందని ఓబీసీ మోర్చా డివిజన్ కోఆర్డినేటర్ మండల కార్తీక్ గౌడ్ అన్నారు. మండలంలో పల్లెపల్లెకు ఓబీసీ.. ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని గురువారం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మామిడాల రమేష్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఓబీసీల పట్ల చిన్నచూపు చూస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం కుదించారని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్, నాయకులు వనపర్తి మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు బానోత్ వీరమ్మ, లక్ష్మీనర్సయ్య, బ్రహ్మాచారి, రమేష్, తదితరులు ఉన్నారు.

గీతకార్మికులు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్సై రాధాకృష్ణ

చెన్నారావుపేట : గీతకార్మికులు ఆర్థికంగా ఎదగాలని ఎక్సైజ్ ఎస్సై రాధాకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గీతకార్మిక సంఘం ఆవరణలో చెన్నారావుపేట, రంగాపురం గీతకార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా గీతకార్మిక సంఘంలో విలీనంగా ఉన్న రంగాపురం ఈ రోజుతో నూతన సొసైటీగా ఆవిర్భావం చెందడం అభినందనీయమన్నారు. నేటి నుంచి రెండు సొసైటీలుగా విడివిడిగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తాయన్నారు. సంఘంలో నూతన సభ్యత్వం స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల గీత కార్మికులు తమ దరఖాస్తులను అందించాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్, కో అసిస్టెంట్ ఎస్సై సోమశేఖర్, గౌడ సంఘం అధ్యక్షుడు జోరు వీరయ్యగౌడ్, మాచర్ల కొమ్మాలు, కార్యదర్శి దొంతి సంతోష్‌గౌడ్, కొయ్యడి శ్రీను, డైరెక్టర్లు గొడిశాల సురేందర్, మాచర్ల ఎల్లగౌడ్, సంకటి చంద్రమౌళి, నర్సయ్య, శంకర్, గోపగాని ప్రభాకర్, ఉపేందర్, రాజారాం, బత్తిని వెంకటేశ్వర్లు ఉన్నారు.

'ఉపాధి హామీ' పథకాన్ని కాపాడుకోవాలి



చెన్నారావుపేట: ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న రైతులు, కూలీలు, నాయకులు



దుగ్గొండి: మాట్లాడుతున్న ఆకుల శ్రీనివాస్

నెక్కొండ: మండలంలోని చంద్రుగొండ, పనికర, ముదిగొండ, గొల్లపెల్లి, బంజరుపల్లి, దీక్షకుంట గ్రామాల్లో ఎమ్మెల్యే పిలుపు మేరకు గురువారం ఆయా గ్రామాల్లో కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి ఉపాధి హామీ కూలీలు పోస్టుకార్డుల ద్వారా సందేశం పంపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పెద్ది పాల్గొని, మాట్లాడుతూ... ఉత్తర యుద్ధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, జెడ్పీటీసీ లావుడ్యా సరోజ, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కుయుక్తులను తిప్పికొడతాం..

చెన్నారావుపేట : కేంద్ర ప్రభుత్వ కుయుక్తులను తిప్పి కొట్టి ఉపాధిహామీని కాపాడుకుంటామని బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని కోనాపురం, ఉప్పరపల్లి, అక్కల్‌చెడ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో ఉత్తర యుద్ధం కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వానికి రైతులు, కూలీలు, నాయకులు పోస్ట్ కార్డులను గురువారం పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని చేపట్టిన ఉత్తర యుద్ధం గురువారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ మేరకు చలపర్తి, వెంకటాపురం, రేకంపల్లి గ్రామాలలో ఉత్తరాలు పంపే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చలపర్తిలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల, సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



సంగెం: శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ శారద

సంగెం : ప్రజలందరికి చక్కని చూపు ప్రసాదించాలని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గన్ను శారద కోరారు. మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశ కార్యకర్త ఇంటింటికి వచ్చి కంటి వెలుగు అహ్వాన పత్రిక అందిస్తారని ఆయా తేదీల్లో ప్రజలందరు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన వారు అద్దాలు, మందులు ఉచితంగా పొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదినేని రాంరెడ్డి, నాయకులు గన్ను సంపత్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తప్పెట రమేష్, డాక్టర్ సరోజ అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగాపురంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పసునూటి రమేష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్‌కుమార్, రామేల్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, హెల్త్ సూపర్‌వైజర్ శ్వేత, రాజకుమారి, శివ, సాజియా, ఆశ వర్కర్లు సంధ్య, అరుణ, రమాదేవి, అన్నపూర్ణ, వనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

19న మహ్మద్ గౌస్ వర్ధంతి సభ



చెన్నారావుపేట: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బాధ్యులు

చెన్నారావుపేట : పీడిత వర్గాల ఆశాజ్యోతి మహ్మద్ గౌస్ ద్వితీయ వర్ధంతి సభను, స్థూపావిష్కరణను జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యు) మండల నాయకుడు జన్ను రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మొర్రి శ్రీను, మొగిళి వెంకట్‌రెడ్డి, శేఖర్, అచ్చానాయక్, రాజా ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

సంగెం : ఎంసీపీఐ కార్యదర్శి గౌస్ స్థూపం ఆవిష్కరణ, రెండో వర్ధంతి వాల్‌పోస్టర్‌ను ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి ఇస్మాయిల్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌస్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ నెల 19న గౌస్ వర్ధంతి సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రౌతు రేణుక, శ్రీనివాస్, దత్తు, దూడయ్య, రాజేందర్, జితేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.